భగవద్గీత

# శ్రీ కృష్ణుని గీతావాణి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీ కృష్ణుని

# గీతావాణి

—: గ్రంథకర్త :—

ఐ. కృష్ణారావు



శ్రీ కృష్ణుని గీతబోధ

# శ్రీ కృష్ణుని గీతావాణి

భార్యకు వ్రాసిన లేఖలు

( ప్రథమ భాగము )

ఎనిమిదణాలు

# ముందుమాట

ధర్మపత్రికకై వ్రాయబడిన యీ లేఖలు అనివార్య కారణములచే అసంపూర్ణముగ యుండి పోయినవి. ప్రస్తుతము పాఠక లోకమున కందించు చున్న తొమ్మిదవ లేఖలు కూడ అప్రయత్నముగ ప్రారంభించి అతిస్వల్ప వ్యవధిలోనే పూర్తి చేయవలసి వచ్చినది. సమయమున కందు బాటులో యుండిన ముఖ్య గ్రంథములు కొంతవరకు తోడ్పడినవి. అట్టి గ్రంథముల పట్టిక కూడ చేరుచున్నాను.

గీతా శ్లోకముల ఆంధ్ర తాత్పర్యములను శ్రీమద్భగవద్గీత (శ్రీరామ కృష్ణ మఠము వారి ప్రచురణ), మరియు గాంధీమహాత్ముని అనాసక్తి యోగము (దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారి అనువాదము) నుండి గ్రహించితిని. పై రెండు పుస్తకముల ప్రచురణకర్తలకు, గ్రంథకర్తలకు కృతజ్ఞతలు తెలుపు కొను చున్నాను.

లేఖలను పరిశీలించి, ఆశంసా పత్రమును దయచేసిన శ్రీ వరదా చార్యుల గారికి, ప్రచురణ కార్యక్రమములో తోడ్పడిన మిత్రులందరికీ కృతజ్ఞతలు వెల్లడించు చున్నాను.

పుస్తకము అచ్చు యగుచున్నప్పుడు నేను స్వగ్రామములో యుండుట మూలముగ కొన్ని తప్పులు దొరలి పోయినవి. పుస్తకము చివర తప్పొప్పుల పట్టిక చేర్చితిని. అవి సరిచేసుకొని గ్రంథమును పఠించవలసినదిగా పాఠకులను వేడుకొను చున్నాను.

పాఠకుల యొక్క సూచనలు, విమర్శలు సంతోషముతో స్వీకరింతును

గ్రంథకర్త.

# ఆశంస

గహనమైన వేదాంత విషయమును శృంగార మార్గమున బోధించుట వలన సర్వజనావగాహన యోగ్యమై యుండును. భాగవత మహాపురాణ మట్లే వ్రాయబడినది. శ్రీకృష్ణ పరబ్రహ్మావతారము ప్రపంచ జనులను ముక్తి మార్గానుగాముల నొనర్చుటకై యేర్పడినది. ఆ పరాత్పరుని లీలా విశేష ములను సర్వజన హృదయ రంజకముగా రచించిన శ్రీ శుకుడు మనకెల్లరకు అనుసంధింప బడవలసిన వాడు.

భాగవత మహాగ్రంథ మందలి రహస్యములను లేఖా రూపమున కృష్ణరావుగారు తమ ధర్మపత్నికి అందించ బూనుట ముదావహము. కావున గహన విషయములను సులభ మార్గముల ద్వారా అందించుట సరియైన రచనా పద్ధతి. స్త్రీలకు వేదాంత వ్యవహారములను అందించుట ఈ లేఖా సారస్వత మెంతయో ఉపయోగకారి యగును.

కృష్ణరావు గారి రచనా పద్ధతి సరళముగా, సులభ గ్రాహ్యముగా నున్నది. వీరు ఇట్టి రచనా విధానమున నిష్ణాతృత్వము నార్జించి తెలుగు సారస్వతమునకు వన్నె తెత్తురని ఆశింతును.

ఇట్లు

1—12—1954 వానమామలై వరదాచార్యులు

# విషయ సూచిక.


| | | |
|---|---|---|
| 1. | మొదటి లేఖ.... .... .... | శ్రీకృష్ణుని జీవితము |
| 2. | రెండవ లేఖ .... .... .... | శ్రీకృష్ణుని లోకపూజ్యత |
| 3. | మూడవ లేఖ.... .... .... | గీతావాతావరణము |
| 4. | నాలుగవ లేఖ .... .... | గీతాదర్శము |
| 5. | ఐదవ లేఖ .... .... .... | ఈశ్వరుడు—సృష్టి |
| 6. | ఆరవ లేఖ .... .... .... | స్థితి లయములు |
| 7. | ఏడవ లేఖ .... .... .... | ఆత్మక్షేత్రజ్ఞుడు జీవుడు |
| 8. | ఎనిమిదవ లేఖ .... .... | సాత్విక ప్రాంతము |
| 9. | తొమ్మిదవ లేఖ .... .... | రజోగుణ తమోగుణ ప్రాంతములు. |

# మొదటి లేఖ

ప్రియసీ !

1. గత సంవత్సరము ఇదేరోజు ఎన్నడులేని సంతోషముతో మనము గోకుల అష్టమిని వైభవముగా జరుపుకొన్నాము. నేడో? మనము, వందలమైళ్ల దూరములో నున్నాము. ఈ దినముయొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలియజేయు ఉద్దేశముతో నేనీ లేఖను వ్రాయుచున్నాను.

2. దాదాపు (3000) మూడువేల సంవత్సరముల క్రితము ఇదేరోజు మధురా పట్టణములోని ఒక చెరసాలలో దేవకీ వసుదేవులకు ఒక కుమారుడు జన్మించెను. అతని శరీరము నలుపుగ యుండుటచే కృష్ణుడు (నలుపు శరీరము కలవాడని అర్ధము) అను నామముచే ప్రసిద్ధిజెందెను. బాల్యము నుండి అతనిలో దివ్యతేజస్సు తొణికిసలాడుచుండెడిది. అతడు శిశువుగ యున్నపుడె పూతన, శకటాసురుడు, తృణావర్తుడు అను రాక్షసులను సంహరించెను. పెంపుడుతల్లియైన యశోదకు తన నోటిలో సమస్తవిశ్వమును సూర్యచంద్ర నక్షత్రములు, భూమి, పర్వతములు, నదులు, వృక్షములు, మరియు సమస్తజీవకోటి చూపించి అణువు మొదలుకొని బ్రహ్మాండము పర్యంతము తనయందే యున్నట్టు గోచరింపజేసెను.

3. శ్రీ కృష్ణుడు గోకులము లోని ఇతర బాలుర తోడ్పాటుతో. గోపికల యొక్క గృహములలో ప్రవేశించి వెన్నను దొంగిలించువాడు. వెన్నను దొంగిలించిన కృష్ణుని చూచి పట్టుకొనుటకు ఆ గోపికలు ఎంతయో కనిపెట్టు కొనియుండువారు. ఒకనాడు పెరుగు కుండను పగుల గొట్టుటవల్ల యశోద అతనిని త్రాడుచే ఒకరోలుకు కట్టివేసెను. కృష్ణుడు రోలు యుక్తముగా ప్రాకులాడుచువెళ్లి సమీపమునందు రెండు వృక్ష స్వరూపములను పొందిన కుబేరుని కుమార్థులైన నలకుబేర, మణిగ్రీవులను తాకి శాపవిముక్తులను జేసెను.

4. వెన్నెలరాత్రులలో యమునానదీ తీరమందు తరుచు శ్రీకృష్ణుని మురళీనాదము వినవచ్చెడిది. ఆ మ ధు ర గానమునకువశులై గోపికలు, గోవులు, గోపాలురేకాక సమస్త పశు పక్ష్యాదులును తన్మయులై శరీరస్మృతిని కోల్పోయెడివారు. గోపికలా వేణునాదము విన్నంతనే నిశిరాత్రులందైనను తమ తమ గృహములను భర్తలను విడిచి కృష్ణునివద్దకు పరుగిడివచ్చెడివారు. వివశులై అతని చుట్టుచేరి నృత్యము చే సె డి వా రు. కృష్ణునియొక్క దివ్యస్వరూపముచే దీపమునకు పతంగములవలె వారు అకర్షింపబడువారు. బాహ్యస్మృతిని గోల్పోయి ఆత్మానందము ననుభవించెడివారు. గోపికలలో సౌందర్యవతియైన రాధ శ్రీకృష్ణుని దివ్యమంగళ స్వరూపముచే ఆకర్షింపబడి పిచ్చిదై జీవితమంతయు కృష్ణుని కొరకే పరితపించినది. ఆ రీతిగా పరిత పించుటలో ఎట్టి దివ్యానుభూతి అమె పొందెడిదో మనమీ స్థితిలో గ్రహించ లేము. అట్టి అనందమును మనము పొందుటకు ఆమెవలె పిచ్చివారము కావలసినదే! ఈ కాలములోనే మరికొందఱు క్రూర రాక్షసులగు బకాసురుడు, అఘాసురుడు, అరిష్టాసురుడు అనువారలను శ్రీకృష్ణుడు సంహరించెను. ఇంద్రుడు, అగ్ని, నారదుడు, బ్రహ్మ మరియు కాళీయ సర్పము తమ తప్పిదముల తెలుసుకొని శ్రీకృష్ణుని శక్తి సామర్థ్యములను అంగీకరించిరి. గోపికలు కోరిన కోరికను పూర్తిచేయుటకై నదీతీరమందు స్నానముచేయు నపుడు వారి వస్త్రముల నపహరించి, విగత వస్త్రలయి వచ్చి తమ వస్త్రములను తీసికొనునట్లు చేయువాడు. కృష్ణుని తమ భర్తగా పొందుటకై వారొక వ్రతమును చేసియుండుటవల్ల అతడీ రీతిగ వారి కోర్కెను నెరవేర్చెను. తనచే అకర్షితులయి తన ప్రేమకు వశులైన గోపికలను, గోపాలురను, గోవులను విడిచి కర్తవ్య ప్రేరణ చిత్తుడై, గోకులమును విడిచి మధురా నగరమును చేరుకొని రాజదుస్తుల నిచ్చుటకు నిరాకరించిన చాకలిని, కు వ ల యా పీడమను ఏనుగును, చాణూరుడు ముష్టికుడను మల్లయుద్ధ నిపుణులను తుదకు క్రూరుడైన తన మేనమామయగు కంసుని వధించి తాతయైన ఉగ్ర సేనుని రాజుగచేసి చెఱసాలలో క్రమగ్గుచుండిన తల్లిదండ్రులను విడిపించెను.

5. శ్రీకృష్ణ బలరాములు అవంతీపుర నివాసియైన సాందీపుడను పండితోత్తమునివద్ద వేద వేదాంగములను, తర్క వ్యాకరణ శాస్త్రములను ధర్మశాస్త్ర అర్థిక శాస్త్రములను, ధనుర్వేదములను అభ్యసించిరి. గురుదక్షిణగా అతడు తన మృతుడైన కొడుకును జీవింప చేయుమని కోరగా, రాక్షసుడైన పాంచజన్యుని సంహరించి పాంచజన్యమను శంఖమును తీసికొని యమధర్మరాజుచే ముని కుమారుని బడసి, తమ గురువునకు అప్పగించెను. తదుపరి అంగీరసుని వద్దకు వెళ్ళి తన విద్యా ప్రావీణ్య మునుచూపి అతని మన్ననలకు పాత్రుడయ్యెను.

6 తరువాత విదర్భదేశమునకు రాజు అయిన భీష్మకుని పుత్రికయగు రుక్మిణియను కన్యకను ఆమెయొక్క కోరిక ప్రకారము అచటికివెళ్ళి వీరుల నెదుర్కొని మధురకు తోడ్కొని తెచ్చి వివాహము చేసుకొనెను. దుష్టులని పేరు బడసిన నరకాసుర బాణాసురులతో పోరాడి వధించెను. భీమునిచే జరాసంధుని చంపించెను. ధర్మరాజుచే చేయబడిన రాజసూయ యాగ మందు శిశుపాలుని వధించెను. రాజుయైకూడ సహాధ్యాయుడైన బీద బ్రాహ్మణుడగు కుచేలుని సత్కరించెను. కౌరవ పాండవుల మధ్య పెరిగిన వైరములలో ధర్మనిరతులయిన పాండవుల పక్షము వహించి వారిని కంటికి రెప్పవలె కాపాడెను. కౌరవ సభలో ద్రౌపదియొక్క మానమును రక్షించెను. అడవిలో దూర్వాసుని ఆకలిని మాన్పెను. యుద్ధ నివారణకై శాంతి దూతగా కౌరవ సభకువెళ్ళి శాంతి సందేశము నిచ్చెను. శాంతి ప్రయత్నములు విఫలముకాగా అనివార్యమైన మహాభారత యుద్ధములో నిరాయుధుడై అర్జునికి సారథియై అతనికి జ్ఞానబోధచేసి వీరాధి వీరుల నందరిని వధించునట్లు చేసెను. యుద్ధానంతరము దాదాపు ముప్పది సంవత్సరములు జీవించి సముద్ర తీరమందు యోగారూఢుడై యున్న సమ యమున ఒక వేటకాని బాణమునకు గురియై తన భౌతిక శరీరమును త్యజించెను. దుర్మార్గులను వధించి ధర్మమును నెలకొలుపుటకు అవత రించిన భగవంతుడు శ్రీకృష్ణుడు. శ్రీకృష్ణుని ప్రేమ నీకు లభించుగాక.

# రెండవ లేఖ

ప్రేయసీ !

నిన్నటిరోజు శ్రీకృష్ణుని సంక్షిప్త జీవితమును గూర్చి తెలిపితిని. నీ పట్ల గల ప్రేమానురాగములకు వశుడనై, శ్రీకృష్ణుని లోకపూజ్యతను గూర్చి అతని బోధనల గురించి గూడ తెలియచేయ దలచితిని. కాని ఇది ఎంతటి కఠిన కార్యమో ఊహించుటకు కూడ మన శక్తిచాలదు.

మహర్షులు, భక్తాగ్రేసరులు, యోగిశ్రేష్టులు, మధుర భావతన్మయులు, నిష్కపట చిత్తులు, కర్మయోగులు, రాజకీయ తంత్రజ్ఞులు శ్రీకృష్ణుని నుండి బయలు వెడలిన ఒకానొక భావమునకో, లేక ఒకానొక కార్యమునకో వశులై, ఆకర్షింప బడినవారై, ఆయన లోకపూజ్యతను వర్ణించుచు వర్ణించుచు, సంతృప్తి గానక తమ యొక్క అశక్తతను ప్రకటించుకొనిరి. అన్ని రంగములలో, అన్ని దశలలో, ఆదర్శప్రాయుడైన శ్రీకృష్ణుని గ్రహించుటకు మరొక శ్రీకృష్ణుడే కావలయును. మనము మనశక్త్యాను సారము తెలుసుకొనుటకు ప్రయత్నింతము.

శ్రీకృష్ణుని గూర్చి తెలియజేయు పురాతన గ్రంథములలో భాగవతము, భారతము, విష్ణుపురాణము బ్రహ్మవైవర్త మరియు భాగవత పురాణములు ముఖ్యమైనవి. అధునా తన గ్రంథములు దాదాపు పదివేల వరకుండును. వీటన్నిటిలోని ముఖ్య విషయములను ఒకచో చేర్చి, ఒక గ్రంథముగ ప్రకటించినను శ్రీకృష్ణుని గూర్చిన పరిపూర్ణ గ్రంథమని చెప్పుటకు వీలు లేదు. అందువల్లనే యుద్ధరంగమందు అర్జునుడు అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు: నన్ను గురించి తెలుసుకొని ఏమిచేయుదువు: నా యొక్క ఒక అంశముచేతనే ఈ జగత్తును ధరించి యున్నానని" చెప్పెను ? ఇట్టి పురుషోత్తముని గూర్చి ఏ రీతిగ నీకు తెలియ జేయుదునా

యని తికమక పడుచున్నాను. అసాధ్యమని తెలియును. కాని నీ నిమిత్తమై, నీ ద్వార అనేకులకు ఉపయోగపడునని తలంచి ప్రయత్నించుటకు పూను కొనుచున్నాను.

ఆకాశములో తేజస్వరూపుడైన సూర్యభగవానుని వైపు చూడుము' ఆ తేజమును చూడలేక కనులను మూసుకొందువు. "సూర్యుడు ఏ తేజస్సుముందు తన ప్రకాశమును కోల్పోవునో అట్టి సహస్ర సూర్యులకు మించిన తేజస్సు, నా ముఖ్య స్థానమని, అదియే - నా స్వ రూ ప మ ని " శ్రీకృష్ణుడు అర్జునునకు భోదించుచు వ చిం చె ను. మనకు గోచరించు సూర్యుని మన కనులు చూడలేనపుడు, సహస్ర సూర్యుల తేజస్సునకు మించిన ఆ తేజస్వరూపమునే ఎట్లు చూడగలము? బుద్ధిబలముచే కొంతవరకు ఊహించ వచ్చును. అట్టి తేజస్సు శరీరముగాగల పురుషోత్తము డున్నాడని ఊహించుకొనుము. తేజోరూపుడైన ఆ పురుషుడు, అధర్మమును రూపుమాపి, ధర్మమును నెలకొల్పుటకై, దాదాపు మూడువేల సంవత్సరముల క్రితము, మధురా నగరమందుగల ఒక చెరసాలలో, దేవకీ గర్భమున ప్రవేశించి, మానవ శరీరమును ధరించి భూలోకమున అవతరించెను. జీవిత కాలములోనే దుర్మార్గులను నాశన మొనరించి ధర్మ పరిపాలన నెలకొల్పెను. అతనియొక్క ప్రతి చర్యా, ప్రతి వాక్కు మహోన్నతమైన స త్య ము ల ను బహిర్గత మొనరించినవి.

శ్రీకృష్ణుని బాల్యక్రీడలకు గోకులములోని స్త్రీ పురుషులు ఆకర్షింపబడిరి. వెన్నను దొంగిలించుట, పెరుగు కుండలను పగులగొట్టుట మొదలగు చిలిపి చేష్టలచే వారి హృదయముల నతడు దొంగిలించెను. గోపికల హృదయములు కృష్ణునికొరకు పరితపించ సాగినవి. గోవుల కా ప రి గా అడవికి వెళ్ళిన కృష్ణుడు, వచ్చుటకు ఆలస్యమైనచో, గో పి క లం ద రూ ఇంకను కృష్ణుడు రాలేదని విలపించెడివారు. గోకులములోని స్త్రీ పురుషులందరిలో కృష్ణప్రేమ ఏ రీతిగా నుండియుండునో ఊహించుకొనుము. ఇట్టి ఆకర్షణ

సా ధారణశిశువు ?లోయుం డునా

అతడుచేయు మురళీనాదము మరింత గొప్పశక్తియై పరిణమించెను. నెయ్యి సమిధలలో వేయుచో అగ్ని ఏరీతిగ ప్రజ్వరిల్లునో అదేరీతిగ, కృష్ణుని యొక్క మురళీనాదము గోపికలలోని ప్రేమను ప్రజ్వాలింప చేసెను. వారి హృదయములు కృష్ణభావ సమన్విత మయ్యెను. తమ నిత్యకృత్యముల మరచిరి. స్త్రీ పురుష తారతమ్యము వారిలో అడుగంటెను. గృహములు చెరసాలలుగ గోచరింప సాగెను. వారికి భర్త లక్కరలేదు, గృహము లవసరములేదు. గోవులవసరములేదు. పాలు, పెరుగు వెన్నెలపై వారిలో మమకారములేదు. కృష్ణుడే వారి భర్త, అతడే వారి సర్వస్వము. అతని సన్నిధే వారి గృహము. అతని నామమే వారి వాక్కు, అతనిని గూర్చిన ఆలోచనలే వారి మనస్సు. వారి హృదయములు కృష్ణమయమై, కృష్ణ సాగరములో ప్రవేశించినవి.

ఆ సముద్రమో! అంతులేనిది. అపరిమితమైనట్టిది. వాటి తరంగముల ధాటికి గోపికల కోమల హృదయములు తాళలేక పోయినవి. హృదయములు బ్రద్దలైనవి. కృష్ణుని రూపము, చూపు, స్పర్శ తుదకు అయన సన్నిధే గోపికలను పిచ్చివారిగా చేసినది. వారికి బాహ్య స్పృహ లేకుండా చేసినది. కృష్ణ తేజము వైపు, పతంగముల మాదిరి వారు పరుగెత్తిరి. ఆ తేజములో తమ బాహ్య స్వరూపముల భస్మమొనరించి అందులో ఐక్యమైరి. వేలకొలది గోపికల హృదయములలో విప్లవకరమైన మార్పు ఎవరు చేగలిగెనో అట్టి వ్యక్తి సాధారణ పురుషుడని భావించ వచ్చునా ?

ప్రపంచ చరిత్ర నవలోకింపుము. మానవుడు అనాగరిక దశనుండి నేటివరకు అనేక యుద్ధములు చేసెను. కొంత కాలము కూటికొరకు కొంత కాలము స్త్రీల కొరకు, కొంత కాలము ఆస్తికొరకు, కొంత కాలము రాజ్యముల కొరకు పోరాడెను. ఈ శతాబ్దములో పరస్పర ద్వేషముచే ఇట్టి పోరాటములు జరుగుచునే యున్నవి. ఈ యుద్ధములలో మానవుడు తమ సోదర మానవులను చంపుటలో అనేక సాహసకృత్యములుచేసి తన శౌర్య ధైర్యములను ప్రకటించుకొనెను. తన ఆనందమునకై ప్రశాంతమైన

పట్టణములను భస్మము చేసిన రాజుల చరిత్రము నీకు గోచరించును. రాజ్య తృష్ణచే వేలాది ప్రజల ప్రశాంత జీవితమును భగ్నపరిచి, వారి పాలిటి యమ దూతలవలె గోచరించు వీరుల వీరగాథలు నీవు చదువ వలసి వచ్చును. వీరందరు వీరులే! శౌర్యధైర్యములు గలవారే! కాని వీరి వీరోచిత కార్యములు స్వార్థ ఆశయములచే ప్రేరేపింపబడి యుండెను. చరిత్రలో, ఒక నూతన దృక్పథముతో అనేక వీరోచిత కార్యములను చేసిన వ్యక్తిని గూడ మనము చూచెదము. అతడు రాజుకాడు. రాజ్యకాంక్షగూడ అతనిలో కనిపించదు. అయినను రాజాధి రాజులను సైతము సింహాసనముల నుండి తొలగించెను. అతని పేరు విన్నంతనే రాజులు తమ సింహాసనముల నుండి దిగివచ్చెడివారు. అతడు కేవలము ధర్మమే ఆశయముగాగొని, ధర్మ ఘాతకులను హతమార్చి, ధర్మనిరతులైన పాలకులకు రక్షకుడై నిలచి ధర్మ సంస్థాపన చేసెను. అతడే శ్రీకృష్ణుడు. ఇతర వీరులకు, శ్రీకృష్ణునికి గల తారతమ్యమిదే. ఇదే శ్రీకృష్ణుని లోకపూజ్యతకు కారణము.

శ్రీకృష్ణుడు స్త్రీల పాలిటి దైవమని చెప్పవచ్చును. రుక్మిణి తనను ప్రేమించి, నిస్సహాయురాలై కాపాడుమని సందేశము పంపగా, రాక్షస పద్ధతిన వివాహము చేసుకొనుటకైనను వెనుకాడక ఆమెను రక్షించెను. ఆమె తలిదండ్రులను, సోదరులనుగాని, సమాజమునుగాని లెక్కచేయలేదు. (స్త్రీ పురుషులకు ప్రేమించు హక్కు కలదు. తల్లిదండ్రులుగాని, సమాజము గాని వారిని నిర్బంధించరాదని ఇందు మూలముగ చూపెట్టెను.)

పరస్త్రీ యొక్క శిరోజములబట్టి, రాజసభ కీడ్చుకొని తెచ్చి, భర్తల యొక్కయు, రాజపరివారము యొక్కయు సమక్షములో ఆమె ధరించిన చీరలను విప్పుటకు పూనుకొనిన కౌరవుల నైతిక పతనావస్థను ఊహింపుము. అదే సభలో తలలువంచి ఈ దృశ్యమును చూడలేక కన్నీరు విడుచుచుండిన భీష్మ, ద్రోణ కృపాచార్యులవంటి పూజ్యులయొక్క నిస్సహాయ స్థితిని తలంపుము. భార్యకు జరుగుచున్న పరాభవమును చూచుచు, ధర్మహాని జరుగునని మారు పలుకక కూర్చున్న ధర్మరాజు యొక్క ధర్మపరాయణత

ఎట్టిదో ఆలోచింపుము. అట్టి పరిస్థితిలో ఏ దిక్కు లేక, ఏ దారి గోచరింపక, "శ్రీకృష్ణా! రమ్ము. రక్షింపుము" అని దీనాతి దీనముగ విలపించిన ద్రౌపది యొక్క ఆర్తనాదమును వినుము. ఆనాడు అసంఖ్యాకమైన వస్త్రముల ఇచ్చి ఒక ద్రౌపదికే కాదు. నారీలోకమునకే అభయహస్త మిచ్చెను. శ్రీకృష్ణుడే ఆ సభలో యుండుట తటస్థించుచో మహాభారత యుద్ధము జరుగకుండెడిదేమొ. కాని ఈ సంఘటన దేశము యొక్క నిజపరిస్థితిని శ్రీకష్ణుని కనులకు గోచరింప చేసినది. అందువలననే అతడు తన విశ్వ రూపము చూపినపుడు "నేను కాలుడను, వీరిని చంపుటకే నేను జన్మించితి"నని ప్రకటించెను. ద్రౌపదియొక్క దీనాలాపము కృష్ణుని మహాభారత యుద్ధ నిర్వాహకునిగ చేసియుండవచ్చును.

రాజభోగముల మధ్యనున్న శ్రీకృష్ణునికి, తినుటకు తిండిలేక, కట్టు కొనుటకు గుడ్డలేక, నివసించుటకు ఇల్లులేక బాధపడుచుండిన గర్భదరిద్రుడైన కుచేలునికి ఎంతటి తారతమ్యము కలదో ఊహింపుము. బీదధనిక తారతమ్యమును రూపుమాపుటకై నేడు ఎన్నో ఆర్థిక సిద్ధాంతములు బయలు దేరినవి. ధనవంతుల ధనమును దోచి, వారిని హతమార్చుమని బోధించు సిద్ధాంతములు కూడ కొన్ని కలవు. ఈ సిద్ధాంతములన్నియు పాక్షికమైన వగుటచే, అవి సత్ఫలితములకు మారుగ దుష్ఫలితములనే కలుగజేసినవి. సిద్ధాంత కర్తలలోని లోపములే వారి సిద్ధాంతములలో గోచరించు చుండును. శ్రీకృష్ణుడు ఆర్థిక శాస్త్రవేత్తగనే గాక విభిన్న రంగములలో గల సమస్యలను పరిశీలించి, కుచేలుని సత్కరించెను. తనతో సమానముగ సింహాసనముపై కూర్చుండ బెట్టుకొనెను. అతనిని యథారీతిగ ఆదరించి, సాగనంపెను. అతని హృదయావేదన గ్రహించి, అతని బీదతనమును తొలగించెను. బీదల నుద్ధరించుటయు, వారి బీద తనమును రూపుమాపుటయు ధనవంతుల కర్తవ్యమనియు, ధనవంతులను అడుగుటకు బీదలకు హక్కుగలదని ఈ సంఘటన ద్వారా శ్రీకృష్ణుడు విశదపరచెను. ఈ విషయమును గ్రహించక మతము బీదల పాలిటి

నల్లమందని కొందరు ఆర్థికవేత్తలు ప్రకటించిరి. అట్టి సిద్ధాంతములను విశ్వసించువారు శ్రీకృష్ణుని ఏ రీతిగానూ అర్థము చేసుకోలేరు. అంత మాత్రమున కృష్ణుని లోకపూజ్యతకు ఏ మాత్రము భంగము వాటిల్లదు. బీదల నాదరించిన శ్రీకృష్ణుడు లోకపూజ్యుడని వేరే చెప్పవలయునా !

శాంతి ప్రియులలో శ్రీకృష్ణుడు అగ్రగణ్యుడు. దేశములో సుస్థిరమైన శాంతిని నెలకొల్పుటకే అతడు జన్మించెను. శాంతి కొరకే అతడు ప్రయత్నించెను. మానవులలో అజ్ఞాన ముండు నంత వరకు యుద్ధములు అనివార్యమని తెలిసియుండి కూడ మహాభారత యుద్ధ నివారణకై శాంతి దూతయై కౌరవుల వద్దకి వెళ్లెను. రాయబారములు ఫలించలేదని, యుద్ధము అనివార్యమని, సిద్ధపడుమని పాండవులను హెచ్చరించెను. ఇరుతెగల మధ్యగల వైరమును మహాభారత యుద్ధముగను, ధర్మమునకు అధర్మమునకు జరుగు యుద్ధముగను జేసి, ధర్మమునకు సారథియై దానిని నిర్వహించెను. ధర్మరక్షణే ఆశయముగల శ్రీకృష్ణునికి లోకపూజ్య పదవి లభించుటలో ఆశ్చర్యమేమి కలదు ?

అన్నిటికన్న ముఖ్యమైన సంఘటన గూర్చి చెప్పుదును. కురుక్షేత్రములో ఇరుపక్షములు తమ తమ బలములతో, యుద్ధసన్నద్ధులై యుండిరి. ఆ సైన్యములో గల బంధుమిత్రాదులను, పూజ్యులైన గురువులను చూచి అర్జునుడు విషాదమునకు గురియై యుద్ధము చేయనని శ్రీకృష్ణునికి చెప్పెను. ఆ విషమావస్థలో శ్రీకృష్ణుడు తన నిజశక్తిని బహిర్గత మొనరించెను. ఆ శక్తి వల్ల ఆనాడు అర్జునుడే వీరాధివీరుడై తన కర్తవ్యమును నిర్వహించెను. ఆ శక్తియే "భగవద్గీత" గా ప్రచారమునకు వచ్చినది. యుద్ధము కోలాహలముల మధ్య బయలు వెడలిన ఈ గ్రంథము, సంసారులలోను, సన్యాసులలోను అమూల్య గ్రంథమై వెలసినది. సంసార కోలాహలములలో

బడి, గృహస్థులమైన మనము ఈ గ్రంథమునకు వారసులమై కూడ మన సంపదను నిలుపుకోలేక పోయితిమి. ఈ సంపదను ఏనాడు మనము చేజిక్కించుకొందుమో అపుడే, మన గృహములలో, సమాజములో, దేశములో, తుదకు ప్రపంచములో సుస్థిరమైన శాంతిని నెలకొల్పగలుగుదుము.

అట్టి మహాగ్రంథమును గూర్చి తెలుపుటకు మరొకపుడు ప్రయత్నింతును.



# మూడవ లేఖ

ప్రేయసీ !

గత లేఖలో శ్రీకృష్ణుని లోకపూజ్యతను గురించి నాకు తోచిన రీతిగా తెలిపితిని. ఈ రోజు ఆయన బోధనల గురించి తెలుసుకొనుటకు ప్రయత్నింతము. ఇది కఠినాతి కఠినమైన కార్యము. శ్రీ కృ ష్ణు ని జీవితమును గ్రహించుటకు ఆయన చేసిన పనులను ఆధారముగ గ్రహించితిమి. కాని ఆయన బోదనల గ్రహించుటకు ఇతర ఆధారములు అంతగ ఉపయోగ పడవు. ఆత్మ సాక్షాత్కారము కలిగినపుడే ఆయనప్రతిపాదించిన సమన్వయ సిద్ధాంతాలను గ్రహింప గలుగుదుము. బుద్ధిబలము నుపయోగించి కొంత వరకు గ్ర హిం ప వ చ్చు ను. అందువలననే లే ఖ ను వ్రా యు ట కు సాహసించితిని.

శ్రీకృష్ణుని బోధనలకు ముఖ్యాధార గ్ర ం థ ము లు మూడు గలవు. ౧. భగవద్గీత ౨. అనుగీత 3. ఉద్ధవగీత అనునవి. మొదటి రెండును మహా భారత గ్రంథములోని భాగములు. మూడవది భాగవత పురాణము లోని భాగము. పై ఆధార గ్రంథములేగాక మహాభారతములోను, ఇతర పురాణములలోను అచటచట శ్రీకృష్ణుని ఉపదేశములు లభించును. ప్రస్తుతము మనము భగవద్గీత గ్రంథమునే గ్రహించుటకు ప్రయత్నింతము.

శ్రీమద్భగవద్గీతకు, అ నే కు లు తమ తమ సాంప్రదాయములను పోషించుకొనుటకై అనుకూలమైన భాషా చమత్కృతితో భాష్యములు వ్రాయ గలిగిరి. అందులో పేర్కొనదగిన ముఖ్యులు ౧. వృత్తికారుడు, ౨. శంకర, 3. రామానుజ, ౪. మధ్వ, ౫. వల్లభ, ౬. నింబార్క, ౭. జ్ఞానేశ్వరులు. వీరి భాష్యములన్నియు కొన్ని ప్రత్యేక సిద్ధాంతములను పోషించుటకు చేయ బడిన ప్రయత్న ఫలితములే. పై భాష్య కారులలో ఏ ఒకరుకూడ శ్రీకృష్ణుని

వలె గృహ బాధ్యతలనుగాని, స మా జ బాధ్యతలనుగాని నిర్వహించలేదు. నిర్వహించుటకెట్టి ప్రయత్నముకూడ చే య లే దు. నిత్యజీవితమునుండి విడివడి అసాధారణ జీవితములను గడిపినవారే.

పై బాష్యములేగాక మరికొందరి భాష్యములనుగూడ మనమీ సందర్భములో తె ల సి కొ ను ట ప్రయోజనకరముగ నుండును. అ ట్టి వా రి లో ముఖ్యులు ౧. బాలగంగాధర తిలకు, ౨. గాంధీ మహాత్ముడు. వీరిరువురును శ్రీకృష్ణునివంటి ప్రజ్ఞా ప్రతిభలు చూపలేక పోయినను, అయనవలె గృహ బాధ్యతలను, దేశ బాధ్యతలను ని ర్వ హిం చి రి. వీరు శ్రీకృష్ణుని బోధనలను అయన స్వీయ జీవితమును ఆదర్శముగగొని అయన యడుగు జాడలలో నడచినవారే. పై రెండు భాష్యములతో పాటు మరొక భాష్యముకూడ చేర్చ వచ్చును. దానిని భారత ప్రభుత్వ ఉపాధ్యక్ష పదవిని నిర్వహించుచున్న శ్రీ రాధాకృష్ణ పండితుడు వ్రాసెను.

పై భాష్యముల ప్రమాణా ప్రమాణములను నిర్ణయించు బాధ్యత పండితులకే వదలివేయుదము. ఈ కోలాహలములలో ప్రవేశించి నిన్ను మరింత కలవరపెట్టుట నాకిష్టములేదు. గీతా గ్రంథములోని విషయములను సంక్షిప్తముగను, సులభబోధకమగు రీతిగ తెలియజేయుటయే ఈ లేఖ ద్వారా నేను చేయదలచిన ప్రయత్నము. ఇందులో నేను సఫలుడ నైనను, నీకు కొంత ప్రయోజనము మాత్రముండునని, గీతను గ్రహించుట్కు కది తోడ్పడునని విశ్వసించుచున్నాను. ఇక గీతా గ్రంథములోని విషయములను నేను గ్రహించిన రీతిగా తెలుపుదును. ఇవినా స్వంత. అభిప్రాయములని మాత్రము నీవు తెలుసుకొనుము.

గీతా తత్వమును గ్రహించుటకు పూర్వము గీత ఎట్టి వాతావరణములో ఎవరి నుండి బహిర్గతమై ఎవరికి లభించెనో మనము తెలుసుకోవలయును అపుడే మనము గీతయొక్క ఉద్దేశ ప్రయోజనములతో పాటు గీతాజ్ఞానమును పొందు అర్హత ఎట్టి వ్యక్తులకు కలదో గ్రహింపగలుగుదుము.

కురుక్షేత్ర రణరంగములో కౌరవ పాండవ సేనలు ఒకరి కొకరు ఎదురుగ నిల్చి యుద్ధమును ప్రారంభింపబోవు సమయమది. ఆ సమయ మందు మృత్యువునకు సిద్ధపడి యుద్ధము చేయుటకై వచ్చిన బంధువులను, శ్రేయోభిలాషులైన మిత్రులను, ప్రేమ పాత్రులైన కుమారులను, పూజ్యులైన గురువులను, దుష్టులైన కౌరవులను, చూచుటచే అర్జునునికి విషాదము కలిగెను. అతని శరీరము పటుత్వము దప్పెను. రోమాంచలమై గాండీవము చేతినుండి జారెను. అతని మనస్సు చలించెను. రాజ్యము కొరకై బంధువులను, మిత్రులను, పూజ్యులైన గురువులను చంపుట నీచకృత్యమని, అట్టి కృత్యమువల్ల ధర్మహాని కలుగుననియు, సమాజములో అరాచకము ప్రబలి సాంఘిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై పోవుననియు, ఇట్టి ఘోర పాప కార్యమునకు సిద్ధపడుటకు బదులు, భిక్షమెత్తుకొని జీవించుట మేలని శ్రీకృష్ణునితో చెప్పెను. బంధువులపట్ల, మిత్రులపట్ల, గురుజనులపట్ల గల వ్యామోహముచే కలిగిన ఈ విషాదమును, పాండిత్యముచే సమర్థించుకొని కర్తవ్యమునుండి విముఖుడగుటకు ప్రయత్నించును. తుదకు శ్రీకృష్ణుని, తన కర్తవ్య మేమిటో, తనకేది శుభకరమో, దేనిచే తనలో కలిగిన దీనత్వమును, ధర్మ సందేహము తొలగునో బోధింపుమని వేడుకొనును.

కౌరవ పాండవుల యొక్క ఆశయములను, వారవలంబించిన సాధనా విధానములను పరిశీలించిన, వారి మధ్య జరుగబోవు యుద్ధము ధర్మయుద్ధ మని స్థితప్రజ్ఞుడైన శ్రీకృష్ణుడు విశ్వసించి, దానిని నిర్వహించుటకు పూనుకొనెను. ఈ యుద్ధ నివారణకు పలువురు ప్రయత్నించిరి. తుదకు శ్రీకృష్ణుడే అశేష ప్రజానీకము యొక్క శ్రేయస్సు గోరినవాడై, శాంతి దూతయై కౌరవ సభకు వెళ్ళి, పాండవులకు ఒక గ్రామమైనను లేదా వుండుటకు ఐదు గృహములనైన నివ్వమని, యుద్ధము నివారింపబడునని ప్రకటించి కూడ యుద్ధమును నివారింప లేకపోయెను. ఈ యుద్ధము అనుల్లంఘనీయమైనట్టియు, మానవ శక్తికి అతీతమైనట్టియు, ప్రకృతి యొక్క మహత్తర శక్తి స్వరూపము దాల్చినది. దానిని అర్జునుడు ఎదుర్కొన


లేదు. శ్రీకృష్ణుడు ఎదుర్కొనుట కష్టపడడు. కౌరవ పాండవ సైన్యములు శక్తికి లొంగిపోయినవి. అర్జునుడు హృదయ దౌర్బల్యమునకు లోనై యుద్ధము చేయకున్నను యుద్ధము తప్పదు. హత్యాకాండ జరిగి తీరును. దీనిని శ్రీకృష్ణుడు గ్రహించినంతగ ఇతరులు గ్రహించలేరు. అందువలననే శ్రీకృష్ణుడు యుద్ధము చేయుమని పలుమార్లు అర్జునునకు గీతా బోధ చేయుచు హెచ్చరించెను. తుదకు నీవు వివశుడవై యుద్ధముచేయుదువని వచించెను.

అర్జునుని ముందు నిశ్చితమైనట్టియు, మార్చుటకు వీలులేనట్టియు కర్తవ్యము కలదు. కాని నిర్వహణకు వలయు శక్తి సామర్థ్యములు అతనిలో గల వ్యామోహముచే, అతనికి కలిగిన ధర్మ సందేహములచే నిరుపయోగమైనవి. సందేహములను నివృత్తిచేసి, వ్యామోహములను తొలగించి కర్తవ్య నిర్వహణకు వలయు శక్తిని ప్రసాదించ గలిగినట్టి గురువరేణ్యుడు అతనికి కావలసి వచ్చెను. అట్టి గురుతరమైనట్టి బాధ్యత నతడు శ్రీకృష్ణున కప్పగించెను.

•

శ్రీకృష్ణుడు మందహాసముతో నీ బాధ్యతను స్వీకరించెను. ఎందు నిమిత్తమై తను మానవ దేహమును ధరించెనో ఆ సమయ మాసన్నమైనదని గ్రహించెను. శంఖములు, భేరులు, ఢక్కాలు, మృదంగములు మొదలుగా గల రణధ్వనులచే భీషణాకృతిని దాల్చిన యుద్ధరంగమందు చంపుటో లేక చచ్చుటో యను తీవ్ర ద్వేషభావములచే నిండియుండిన అసంఖ్యాక సైన్యముల మధ్య నిలచి శ్రీకృష్ణుడు అర్జునునిలోని ధర్మ సందేహములు తొలగించుటకు పూనుకొనును. సాంఖ్యము, యోగము కర్మజ్ఞాన భక్తియోగములు ఇతర ధర్మ శాస్త్రములు, యజ్ఞదాన తప క్రియలతో కూడుకొన్న కర్మకాండయు, వేదములు, వేదాంతమునకు సంబంధించిన సమస్త జ్ఞానము తన అఖండ తేజోస్వరూపమైన సచ్చిదానంద

సాగరమునుండి బహిర్గతమైనట్టివేయని శ్రీకృష్ణుడు విశ్వసించెను. అవియే ఈసమయమందు అర్జునుని స్థూల దృష్టికి భయంకరములైన తరంగములుగ పరస్పర విరుద్ధమైనవిగా ఏకత్వములేని అనేకత్వము గలవిగను గోచరించు చుండుట గాంచెను. సచ్చిదానంద సముద్రములోని తరంగముల గాంచెనే కాని, సముద్రమును అతడు తెలిసికొనలేక పోయెను. ప్రశాంతమైన సముద్రము నుండియే అల్లకల్లోలమైన తరంగములు పుట్టుచున్నవి. సముద్రము, సముద్ర తరంగములును ఒక్కటే. ఒక్కొక్క తరంగము ప్రత్యేక శక్తి కలిగినదై ప్రత్యేక స్వరూపముతో ముందునకు వచ్చును, తిరిగి వెనకకు వెళ్ళుచుండును. ప్రత్యేక శక్తి స్వరూపములు గలవిగా గోచరించు ఈ సముద్ర తరంగముల భీషణ ధ్వనినే, శ్రీకృష్ణుని ముఖకమలముల నుండి అర్జునుడు వినగలిగెను. శ్రీకృష్ణుడు తన యోగబలముచే శరీర మనో బుద్ధ్యాహంకారములను అతిక్రమించి పరిమితుల ఛేదించి, అపరిమితుడై అఖండ తేజోదీప్తి కలిగిన సచ్చిదానంద సాగర స్వరూపుడాయెను. ఆ సచ్చిదానంద సాగర ఘోషయే గీతావాణియైనది. అదియే భగవద్గీత గ్రంథముగ ప్రచారమునకు వచ్చినది. ఇక ఆ గీతావాణిని కొన్ని లేఖల ద్వారా వినిపించుటకు ప్రయత్నింతును.



# నాలుగవ లేఖ

ప్రేయసీ !

నేడు మనము సముద్ర తీరమందున్నాము. ఆ సముద్రము వైపు చూడుము. చూపు పోగలిగినంతవరకు అగాధ సముద్ర జలములనే గాంతువు. ఏనుగులతో సమానమైన ఎత్తుగల తరంగములు, భీకరమైన ధ్వనులు చేయుచు, మనవైపు పరుగిడుచు వచ్చుచుండుటను గమనింపుము. ఇది చూచుటకు భయంకరమైన దృశ్యమే.

కాని నీవు భయపడకుము. ఈ జల మయమైనట్టియు, భయంకరమైనట్టియు, భీకర ధ్వనులతో కూడుకొనియున్నట్టి సముద్రముతో మనకేమియు సంబంధములేదు. మనము చూడబోవు సముద్రము మరొకటి కలదు. అది సచ్చిదానంద సాగరము. అది ఎల్లప్పుడు ఒకే రీతిగ యుండునది. విజ్ఞానానందములతో కూడుకొనునది. అతి కోమల స్వభావము కలది. మనవలెనే అదియు నాలోచింపగలదు. మన మనోభావము లది గ్రహింప గలదు. తనను గూర్చి తెలుసుకొనుటకు ప్రయత్నించువారిని, తెలియ జేయుటకు ప్రయత్నించు వారిని, తనలో ప్రవేశించి తన శక్తి సామర్థ్యములను చూడదలిచిన వారిని వేయికనులతో చూచుచు రక్షించుచుండును. అట్టి సచ్చిదానంద సాగరములోను, మనవైపు పరుగిడి వచ్చుచున్న తరంగములను చూతము. అవి మహత్తరమైన శక్తిని కలిగి యుండియు, భయంకరముగ గోచరింపవు. అవి ప్రేమానందములచే వివశలై పరమాత్మానుభవము కలిగించు నిమిత్తమై మనవైపు పరుగిడుచు వచ్చుచుండును. వాటి సహాయముచే మనమా సచ్చిదానంద సాగరములో ప్రవేశించి చూతము. నిర్భయురాలవై శ్రద్ధతో నన్ననుసరింపుము. అచట జ్ఞాన ప్రేమానందముల చవిచూచి తిరిగి ఆ తరంగముల సహాయముచే

తీరమును చేరుకొందము. అపుడు మనమొక నూతన దృక్పధముతో మన కర్తవ్యములను నిర్వహింతుము. అద్భుతమైనట్టి శక్తిని మనలో గాంతుము ఇట్టి పద్ధతియే కురుక్షేత్రమందు అర్జునునకు అవసరమైనది. శ్రీకృష్ణుడేరీతిన కార్యభారమును నిర్వహించెనో ముందుముందు మనము గ్రహింప గలుగుదుము.

ఆకాశములో ప్రకాశించుచున్న సూర్యుడు ఒక చిన్న ఆట బంతి వలె మనకు గోచరించును. కోట్లకొలది మైళ్ళ దూరమందున్న ఆ సూర్య గోళములో పన్నెండు లక్షల భూగోళములు సునాయాసముగా నిముడును. అది కేవలము తేజో కాంతులచే నిండి యుండునట్టి తెజోసముద్రమును బోలును.ఏతేజోమయ పదార్థము ముందు సూర్యుడు తన తేజమును కోల్పోవునో, అట్టి కాంతిమయ తేజస్సుతో కూడుకొనిన అనంత సాగరము కలదు. ఆ సాగరమునే "బ్రహ్మము" అనియు, అందులోని ఒక బిందువును 'ఆత్మ' యనియు గ్రహింపుము. ఇట్టి తేజోమయ పదార్థమే మన లోపలను, వెలుపలను యున్నదనియు చెప్పి, అది ఎట్టి లక్షణములు కలదో శ్రీకృష్ణుడు అర్జునునకు బోధించుట కారంభించును. ఆ యాత్మ ఎట్టిదో వినుము. ''మనము శరీర ధారణకుపూర్వము ఆత్మ స్వరూపమున నుంటిమి. భవిష్యత్తులో నుందుము. ఆత్మకు వినాశము లేదు. ప్రత్యక్షాది ప్రమాణముల కతీతము. ఆత్మ చంపబడునది కాదు ఎవ్వానిని చంపుచుండుటలేదు. ఆత్మ నిత్యము. వికారములు లేనిది. అది పుట్టుచుండుటలేదు. మరణించుటలేదు. దానికి వృద్ధిక్షయములు లేవు. జీర్ణవస్త్రముల విడచి, నూత్న వస్త్రముల ధరించునట్లు జీవాత్మ శరీరములను విడచి, నూతన శరీరముల బడయుచుండును. ఆత్మను శస్త్రములు ఛేదించలేవు. అగ్ని దహింపలేదు. వాయువు శోషింపజేయలేదు. ఆత్మ అచ్ఛేద్యము (చీల్చబడనిది). అది అవ్యక్తము మరియు అచింత్యము ఒకడీయాత్మను ఆశ్చర్యముగ చూచును. మరొకడు విస్మయముతో

వర్ణించును. ఇంకొకడు విస్మయముతో వినును. చూచియు చెప్పియు, వినియుకూడ ఆత్మను తెలుసుకొనజాలడు. సమస్త ప్రాణుల దేహములలో వెలయు ఆత్మ అవధ్యము.

ఇక బ్రహ్మమను సాగర మెట్టిదో వినుము.

" ఈ జగత్తు నందంతట వ్యాపించియున్న బ్రహ్మము (ఆత్మ) నశింపదు. దానిని నాశన మొనరించునదేదియు లేదు. అది ఇంద్రియములకు గోచరింపదు. మనస్సుచే ఆ లో చిం చు ట కు వలను పడదు. ఎట్టి వికారములు లేనిది. భూతముల జన్మకు ముందును, మృత్యువునకు పిదపను అవ్యక్త స్థితిగలది. పిపీలికాది బ్రహ్మ పర్యంతము నుండెడి బ్రహ్మము (ఆత్మ) యెప్పుడును చంపబడ తగినది కాదు. బ్రహ్మము (ఆత్మ) భూతములలో అభేద్యముగా నున్నను బేదము గల దానివలె నుండును. భూతములను పాలించునట్టిది. నశింప జేయునట్టిది. సృష్టించునట్టిది. పరమేశ్వరుడు దేహము నందుండియు ఏమియు చేయక ఎం దు ను నానక్తుండును గాకయుండును. ఎటు చూచినను నా స్వరూపము చేతులు కాళ్ళు, కన్నులు, తలలు, మోములు గలదయి యున్నది. అది సకల దిశల వ్యాపించి యున్నది. ఎద్దానిని సూర్య చంద్రాగ్నులు ప్రకాశింప షని లేదో అదియే నా పరమ పదము. పరమేశ్వరుడు త్రిలోకముల ప్రవేశించి భూతములను పోషించుచుండును. ఈ రీతిగా తెలియువాడు సర్వము తెలిసినవాడై సంపూర్ణ భావముతో నన్ను భజించు చున్నాడు."

తేజోమయమైనట్టి బ్రహ్మము సర్వత్రా కలదని అనుభవముచే గ్రహించి, అదియే సర్వభూతముల శరీరములలో యున్నదని తెలుసుకొనిన వాని మనోభావములు, అతని చర్యలను గూర్చి గీత ఏమి చెప్పునో వినుము..

" 1. అతడు ఆత్మ మూలము నందాత్మయందు సం తు ష్టు డై యుండును. 2. దుఃఖములందు దిగులుపడక సుఖముల యందిచ్ఛలేక

సమబుద్ధి కలిగియుండును. 3. కోరికలు లేనివాడై యుండును. 4. శుభాశుభముల బడసి నపుడు సంతోషమును విషాదమును పొందడు. 5. ఇంద్రియములను విషయములనుండి మరల్చి ఆత్మపై కేంద్రీకరింపగలిగి యుండును. 6. కోరికలచే వికారమును పొందడు. 7. అహంకారము మమకారము లేనివాడై యుండును. 8. సత్వరజస్తమో గుణములచే కలుగు ప్రకాశము, ప్రవృత్తి మోహములను ద్వేషింపడు. కోరడు. 9. ఉదాసీనునివలె స్థిరుడై గుణములకు చలింపక, అవియే తమ కార్యములను చూచుకొనునని భావించుచు స్వస్థుడై యుండును. 10. బంగారును మట్టి పెల్లను సమముగ జూచును. 11. ప్రియాప్రియములను, నిందాస్తుతులను, మిత్రులను శత్రువులను సమముగా భావించును. 12. సమస్త ఆడంబర ముల త్యజించి వేయును. 13. విద్వాంసుని, బ్రాహ్మణుని, గోవును, ఏనుగను, కుక్కను, చండాలుని సమముగ జూచును. 14. సంశయ రహితుడైన మనస్సును స్వాధీన పరుచుకొన్నవాడై సకల భూతముల కల్యాణమందు నిరతుడై యుండును. 15. తనను సమస్త భూతముల యందును, సకల భూతముల తన యందును జూచుచుండును. 16. సర్వభూతముల పట్ల మిత్రుడై దయాళువై ప్రవర్తించును. 17. అతనిచే లోకమునకు లోకముచే అతనికి సంక్షోభము కలుగదు."

శ్రీకృష్ణుడు మానవుని ఆదర్శమిదియే యని, అట్టి ఆదర్శ ప్రాప్తి కొరకు ఏ మార్గములు కలవో, అందులో శ్రేయోదాయకమైన మార్గమేదో గీత ద్వారా తదితర అధ్యాయములలో వివరించెను.

మనము మరొక లేఖలో ఈశ్వరుడు, ప్రకృతి, జీవుడు, సృష్టి స్థితిలయముల గూర్చి తెలుసు కొందము.

# ఐదవ లేఖ

ప్రేయసీ !

సహస్రసూర్యుల తేజస్సుతో కూడను పోల్చ వీలులేనట్టి తేజోమయమైనట్టియు, ఎల్లకాల ముండునట్టియు, అంతట వ్యాపించియుండునట్టియు 'బ్రహ్మము'కలదనియు, అది ఇంద్రియముల కగోచరమై, మనస్సుచే ఆలోచింప వీలులేనిదై, అవ్యక్తమై, అవినాశమై, ఏమియుచేయక, ఎందును నాసక్తగాక యున్నదని గత లేఖలో తెలుసుకొంటిమి. ఆ లేఖలోనే బ్రహ్మము సృష్టి స్థితి లయముల చేయుననియు, వాటిని పోషించుననియు, అదియే చేతులు, కాళ్ళు, కన్నులు, తలలు, మోములు, చెవులు గలదయి యున్నదనియు చెప్పబడెను. ఇవి పరస్పర విరుద్ధములుగ గోచరించును. ఏమియు చేయనట్టి అవ్యక్తమైన నిష్క్రియ బ్రహ్మమునకు, సృష్టి స్థితి లయముల చేయుచు, చేతులు కాళ్ళు, కన్నులు, తలలు, మోములు కలిగి యున్నటుల కనిపించు వ్యక్త బ్రహ్మమునకు గల వైరుధ్యము సమన్వయ పరచుటకు నేను ప్రయత్నింతును. విశ్వముయొక్క స్వరూప స్వభావములు, మనకపుడు విదితమగును. ఇది జటిల సమస్యలచే కూడుకొనినదిగ గన్పించును, కాని సులభముగ అర్థమగు మార్గమునే మన మనుసరింతము.

భూగోళము నొకసారి చూడుము. అందులో భూ భాగ సముద్ర భాగములను, వాటియొక్క ఖండములు, ఏయే నామములచే పిలవబడు చున్నవో అట్టి నామములను నీ వందులో గాంతువు. ఆ పటమందే కొన్ని నిలువు గీతలును, అడ్డవు గీతలును నీకు గోచరించును. ఈ భూ జల ఖండ భాగములును, వాటి నామములును, నిలువుగను, అడ్డముగను చూపబడిన గీతలును, మన సౌకర్యార్థము, సులభముగ గ్రహించు

నిమిత్తమేర్పాటు చేయబడినవేకాని వాస్తవములో ఇవేవియు భూగోళమం దుండవు. అవి లేకున్నను గ్రహించు నిమిత్తమై ఇట్టి పద్ధతిని అవలంబించ వలసి వచ్చును.

విభజింపబడ జాలని జలప్రాంతములను, కొన్ని సముద్ర ఖండ ములుగ భావించు రీతిగ అఖండ సచ్చిదానంద సాగరములోని ఒక ఖండమును, 'ఈశ్వరుడు' అనునామముతో వ్యవహరింతము. ఇతడు అనా సక్తుడై, ఉదాసీనుడై తనలోనుండి బహిర్గతమగు, కార్యశక్తియైన 'ప్రకృతి'చే సృష్టి స్థితి లయముల చేయుచు వాటిని నియమించు చుండును. అతని కార్యశక్తియగు 'ప్రకృతి' భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, వయస్సు బుద్ధి, అహంకారములను ఎనిమిది స్వరూపములుగ మార్పు చెందును. ఈ కార్యశక్తియగు 'ప్రకృతి' 'ఈశ్వరుడ'ను సాగరమందు వ్యాపించి అందులోనే చిన్నచిన్న జలబిందు వులుగా భావింపచేయును. ఈ జల బిందువులు సాగరములో యున్నను అందులో మిళితమైపోక తమ వ్యక్తిత్వముల కాపాడు కొనుచుండును. ఈ సచ్చిదానంద సాగర జలబిందువులనే జీవాత్మలను పేరుతో వ్యవహ రింతుము. ఇవియే అనంతకోటి జీవరాసులై తలలు, మోములు, ముక్కులు, చెవులు, కాళ్ళు, చేతులు, కన్నులు కలవియై కన్పట్టును. అవ్యక్తబ్రహ్మములో వ్యక్త బ్రహ్మమును, నిష్క్రియ బ్రహ్మము క్రియాత్మక బహ్మను దర్శించి తిమి. ఇవి సమన్వయమగు రీతిని తెలుసుకొంటిమి. జీవుడు శరీరములో యున్నపుడుకాని, దానిని విడుచునపుడుగాని ఈశ్వర స్వరూపమును చూడ జాలడు. కాని దివ్య చక్షువులుగల జ్ఞానులు ఆ స్వరూపము చూడగలు గుదురు. మనము, అజ్ఞాన పంకిలమున బడియుండుటవల్ల ఈశ్వరుని స్వరూపమునుగాని; అతనిచే జరుగుచున్న సృష్టి స్థితి లయముల దృశ్య ములుగాని చూడలేము. ఈశ్వర స్వరూపమును బొందిన శ్రీకృష్ణుని ద్వార జీవ స్వరూపులైనట్టియు దివ్యచక్షువుల చూడగలిగిన అర్జున, సంజయుల యాధారముచే ఈ దృశ్యములను కొంతవరకు గ్రహింప గలుగుదుము.

అర్జునసంజయులు, ఈశ్వర స్వరూపము స్వభావముల గురించి అందులో జరుగుచున్న కార్యములగురించి ఏమిచూచిరో సావధానరాలవై వినుము.

ఆకాశమునందొక్కసారిగ, సహస్ర సూర్యు లుదయించిన నెంతటి ప్రకాశము కలుగునో అట్టి కాంతి యీమహాత్ముని కాంతికి సమమగునేమో! ఆ మహాత్ముడు అనేక రూపములగు ముఖములును, కన్నులును, అనేక అద్భుత దర్శనములను, అనేక దివ్యాభరణములను, ఎత్తబడిన అనేక దివ్యాయుధములను, కలిగియుండెను. ప్రళయ కాలమందు మండు అగ్నివలె మండ భయంకరములగు కోరలచేనొప్పు నీముఖములను చూడగనే నాకు దిక్కు తెలియకుండ నున్నది.

నీ దేహమున (ఈశ్వరునిలో) దేవతలను, నా నా విధములైన సకల భూతసంఘముల చూచుచున్నాడను. బ్రహ్మను, ఈ శ్వ రు ని, దివ్య ఋషులను, దివ్యసర్పములను, ఎటుచూచినను కిరీటములు గల వానిగను, గదలుగల వానిగను, చక్రములు గల వానిగను, తేజోరాశిగను, కాంతిగల వానిగను, అగ్ని సూర్యులయొక్క కాంతివంటి ప్రకాశము గల వానిగను, ఇట్టివాడనని నిశ్చయింప వీలులేనట్టి వానిగను చూచుచున్నాను. ఆది మధ్యాంతములు లేనివానిగను, సూర్యచంద్రులు నేత్రములు గలవానిగను, స్వకీయ తేజస్సుచే సకల జగముల తపింప జేయుచున్న వానిగను, చూచు చున్నాను. భూమ్యాకాశముల మధ్య భాగమంతయు దిశలన్నియు, నీ యొక్కని వలననే నిండియున్నవి. నీ యద్భుత రూపమును, చూచి లోకములన్నియు గడ గడ వణుకు చున్నవి. దేవతలు నీ యందు ప్రవేశించు చున్నారు. అనేకులు, భీతచిత్తులై చేతులు జోడించుకొని నిన్ను స్తుతించు చున్నారు. మహర్షులు, సిద్ధులు, నీ యశోగానము సలుపు చున్నారు. రుద్రులు, ఆదిత్యులు, వసులు, సాధ్యులు, విశ్వదేవులు, అశ్వినీ దేవతలు, మరద్గణములు, పితృదేవతలు, గంధర్వులు, యక్షులు, అసురులు, సిద్ధులు నాశ్చర్యముతో నిన్ను చూచుచున్నారు. భయంకరము

లగు నీ కాంతులు తమ తేజస్సులచే సమస్త లోకముల నిండింప జేయు చున్నవి. నిన్ను కీర్తించి జగత్తంతయును, సుముఖమును బడయు చున్నది. నీ యందనురాగముచు పొందుచున్నది. భయభీతులగు రాకసు లటునిటు పారిపోవు చున్నారు. సిద్ధులందరు నీకు నమస్కరించు చున్నారు.

లయస్వరూపము ఒక యుద్ధరంగ దృశ్యముగ అర్జునుడు చూచెను. సైన్యములలోని ముఖ్యయోధులు, భయంకరములగు కోఱలుగలట్టియు భయానకములగు నీ ముఖములలో ప్రవేశించుచున్నారు. అనేకులు, చూర్ణములగు, శిరస్సులు, గలవారై నీ దంతముల మధ్య దగులుకొని యున్నవారై కాననగుచున్నారు. నదుల యొక్క గొప్ప ప్రవాహములు, సముద్రాభిముఖులై ప్రవహించు రీతి నీ రాజులెల్లరు, మండు చున్న నీ ముఖములలో ప్రవేశించుచున్నారు. పతంగములు, తమ నాశము కొరకై తొందరపడుచు మిక్కిలి వేగముతో మండుచున్న అగ్ని జ్వాలల కాహుతి యగు చందమున వీరందురు మిక్కిలి త్వరపడు చున్నవారై మృత్యువు కొరకు నీ ముఖములందు ప్రవేశించు చున్నారు, నీవు వెలుగు చున్న ముఖములతో వీరినెల్లర మ్రింగుచున్నవాడవై నాలుగు వైపులనుండి భక్షించివేయు చున్నాడవు,

పరమాక్షర రూపముగను, జగత్తున కంతిమ ఆధారముగను, సనాతన ధర్మము యొక్క నాశము లేని సంరక్షకునిగను అనాది పురుషునిగను నిన్ను బావించుచున్నాను. నీవు నాశము లేనివాడవు, సత్తువు అసత్తువు, వీటికి పరమగు బ్రహ్మము నీవే. ఆదిదేవుడవు పురాణపురుషుడవు విశ్వము నకు ఆశ్రయ స్థానమవు, సర్వజ్ఞుడవు. తెలియబడ తగినవాడవు నీవే. పరంధాముడవు. అనంత రూపుడవు, జగమంతట నీవే నిండియున్నాడవు. వాయువు, యముడు, అగ్ని, వరుణుడు, చంద్రుడు, పితామహుడు, ప్రపితామహుడు, మున్నగు వారందరు నీవే. అనంత సామర్థ్యము

కలవాడవు. అమితమగు పరాక్రమము, కలవాడవు. సర్వస్వరూపుడవు. చరా చర ప్రపంచమునకు తండ్రివి, దాని కుత్తముడవగు గురువువు. పూజ్యుడవు. సాటిలేని సామర్థ్యము కలవాడవు."

ఇట్టి భయంకరమైనట్టి దృశ్యమును చూచియే అర్జునుడు గడ గడ వణకి పోయెను. అట్టి భయంకర దృశ్యమును మనము చూడదలతుమా? అట్టి దృశ్యమును ఊహించే శక్తి ఏ రీతిగా నుండునో ఊహించి చూడుము, నీకు తెలుపుటలో ఉద్దేశమిదియే.

పై దృశ్యము కన్న భయానకమైన దృశ్యమును మరొక లేఖలో గాంతువు. దానిని ఈశ్వరుడే వర్ణించును.



# ఆ ర వ లే ఖ

ప్రేయసీ!

గత లేఖలో ఈశ్వరుడు తన ప్రకృతిచే తన యందే ఒక విశ్వ నాటక రంగమును సృజించి, అనంతకోటి జీవరాసుల స్వరూపములను బొందిన నటకుల నందులో గోచరింపజేసెనని తెలుసుకొంటిమి. ఈ విశ్వ సృష్టికి అతడొక నాటక కర్తగా మారెను. ఆ నాటక కర్తయే తన స్వరూప స్వభావముల గూర్చి, తనలో జరుగుచున్న సృష్టి స్థితిలయముల దృశ్యముల నే రీతిగ వర్ణించెనో తెలుసుకొందము. ఈశ్వర వాణిని శ్రీకృష్ణుని ద్వారా అర్జునుడు వినగలిగెను.

ఆ ఈశ్వర వాణిని వినుము.

"నాయవ్యక్త శరీరముచే నీ జగమంతయు నిండియున్నది. నేను వాని యాధారముపై లేను. వానిని పోషించువాడనయ్యు వానిలో నేను లేను. సకల భూతములు నా యందున్నవి. వాటికి యాధారము నేనే. కల్పాంత మందవి నా ప్రకృతి యందు లీనమగును. కల్ప ప్రారంభమైనంతనే వాటిని నేను సృజించుచుందును. మరల మరల సృష్టింప చేయుదును. వాని యుత్పత్తికి నేనే కారణుడను. సప్తఋషులు, మనువులు నా సంకల్పము ననే పుట్టిరి. దేవతలు మహర్షులు నా పుట్టుక నెరుంగరు. వారికి ఆదికారణుడనై యున్నాడను. ప్రపంచములో నేను లేనిదే లేదు. నాకు వందల కొలది రూపములు గలవు. అవి నానా విధములు, దివ్యములు, భిన్నాకృతి బద్ధములు, విభిన్న వర్ణవిలసితములు. ఆదిత్యులను, వసువులను, రుద్రులను, అశ్వినీ దేవతలను, వాయువులను, ఏప్పుడును చూడని విచిత్రముల ననేకము నాలో చూడగలవు. నాయీ దేహమందొక్క చోట గూడి వెలయు చున్న సకల చరా చర ప్రపంచమును చూడుము. క్రి యా త్మ క మై న

బ్రహ్మము (నైన నాలో) వేయి యుగముల వధిని కలిగియున్న రాత్రి పగలు గలది. పగలు రాగానే భూతముల సృష్టియు రాత్రి రాగానే భూతముల లయమునూ జరుగును."

"ఐశ్వర్యముతో గూడినది, లక్ష్మీ సంపన్నమైనట్టిది, ప్రభావయుతమైనట్టిదియు ఏ వస్తువు గలదో అదియంతయు నా తేజము యొక్క అంశము చేతనే పుట్టినది. చంద్రునియందు, అగ్నియందు, వెలయునట్టి సూర్యుని తేజము నా తేజస్సే. నేను భూతములలోని అత్మను, విష్ణువును, సూర్యుడను, మరీచిని, చంద్రుడను, సామవేదమును, ఇంద్రుడను, మనస్సును, ప్రాణములలోని చేతన శక్తిని, శంకరుడను, కుబేరుడను, అగ్నిని, మేరువును, బృహస్పతిని, కుమారస్వామిని, సముద్రుడను, భృగువును, ఓంకారమును, జపయజ్ఞమును, హిమాలయమును, గంగానదిని, అశ్వత్థమును, నారదుడను, చిత్రరథుడను, కపిలమునిని, యుచ్చైశ్రవమును, నైరావతమును, రాజును వజ్రమును, కామధేనువును, కామదేవుడను, వాసుకిని, శేషనాగుడను, వరుణుడను, నర్యముడను, యముడను, ప్రహ్లాదుడను, కాలమును, సింహమును, గరత్మంతుడను, వాయువును, పరశురాముడను, వాసుదేవుడను, అర్జునుడను, వ్యాసుడను, శుక్రాచార్యుడను, మకరమును, సృష్టియొక్క ఆదిమధ్యాంతములును, అధ్యాత్మ విద్యను, వాదించు వారిలో వాదమును, అకారమును, ద్వంద్వమును, సర్వవ్యాపక మగు రూపమును ధరించువాడను, మృత్యువును, పుట్టబోవు వారికి కారణమును, బృహత్సామమును, గాయిత్రిని, మార్గశీర్షమును, వసంతఋతువును, దండమును, నీతిని, మౌనమును, జ్ఞానమును, జూదమును, ఉద్యమమును, ప్రతాపమును, విజయమును, భూతముల శరీరములో జఠరాగ్నిని, భోజనముల జీర్ణింప జేయువాడను, ఓషధముల పోషించువాడను, స్మృతిజ్ఞానమును, ఈ రెంటియొక్క వినాశనమునకు కారణుడను, స్త్రీలలో కీర్తి, లక్ష్మీ, **ధృతి, వాక్కు, స్మృతి, మేధ, క్షమలను, బుద్ధి, జ్ఞానము, మోహశూన్యత,**

క్షమ, సత్యము, ఇంద్రియ నిగ్రహము, శాంతి సంతోషములు, సుఖ దుఃఖములు, జననమరణములు, నిర్భయము, అహింస, సమత్వము, తపస్సు దానము, యశస్సు మున్నగు భావములు నా నుండియే పుట్టు చున్నవి."

"భూతములు స్వాధీనముదప్పి సృష్టింపబడుచు లయమొందు చున్నవి. నేను లోకనాశనము చేయుటకు వృద్ధినొందిన కాలస్వరూపుడను. (ఈ) సేనలలోని యోధులెల్లరు నీవు చంపకున్నను వీరిలో నొక్కరైనను నుండువారు కారు. కాల స్వరూపుడనైన నాచే చంపబడినట్లుగనే భావింపుము."

"వేదములచే తెలియబడ తగినవాడను, వేదాంతమును వెల్లడిచేయు వాడను, వేదముల తెలియువాడను నేనే. వేదములచే గాని, యజ్ఞములచే గాని, దానములచే గాని, ఇతర శాస్త్రాభ్యాసములచే గాని, కర్మములచేగాని, ఘోర తపస్సులచే గాని మనుష్య లోకములో యెవ్వరును నా విశ్వరూప మును చూడజాలరు. నా రూపము యొక్క దర్శనము కడు దుర్లభమైనది. దేవతలు నయిత మీ స్వరూపమును చూడ నాతురత పడుచుందురు."

"'క్షరుడు—అక్షరుడు' వీటికంటె ఉత్తముడైనట్టి, త్రిలోకములో ప్రవేశించి, పోషించునట్టి పరమాత్ముడను. పురుషోత్తముడను. ఈ క్రియాత్మక బ్రహ్మము కంటె మరొక సనాతన అవ్యక్త భావము కలదు. సకల భూతములు నశించినను అది నశింపదు. అట్టి అవ్యక్తమును, నాశనము లేనిదే నా ముఖ్య స్థానము. అదియే పరమగతి. దానిని (నిష్క్రియ బ్రహ్మము) పొందినచో పునర్జన్మము కలుగదు."

విశ్వ నాటకరంగ దృశ్యములను ఈశ్వరుని ద్వారా వింటిమి. ఇట్టి దృశ్యములతో కూడుకొనునట్టి ఈశ్వర స్వరూపమును అర్జున సంజయులు చూచి యుండినచో మన మెందుకు చూడలేము ? ఈ విషయమును మరొక లేఖ ద్వారా తెలుసుకొందము.



# ఏడవ లేఖ

శ్రేయసీ!

కాంతిమయ తేజస్సులచే నిండియున్నట్టి, అనంతమైనట్టి సచ్చిదానంద సాగరములో ప్రవేశించి, జటిలాతి జటిల సమస్యలగు సృష్టి స్థితిలయముల గురించి సులభమగు రీతిగా తెలుసుకొని, అందులో జరుగుచున్న దృశ్యములను గూడ ఊహించుకొనునట్టి అవకాశముల నేర్పరచుకొంటిమి. ఇక తరంగముల సహాయముచే తిరిగి తీరమును చేరుకోవలసి యున్నది. నిష్క్రియ సచ్చిదానంద సాగరమును ఖండితమైనట్టి క్రియాత్మక ఈశ్వర సాగరము నుండి వీక్షింపుము. అది అఖండమైనది. అంతట గోచరించుచున్నదని చెప్పగలుగుదుము. అంతకుమించి ఆ నిష్క్రియ బ్రహ్మము గురించి మనకేమియు తెలియదు. అందులోని ఒక బిందువును గమనింపుము. ఆ బిందువునే శ్రీకృష్ణుడు 'ఆత్మ'యను పేరితో వ్యవహరించెను. ఆత్మ ఎట్టిదో నీ విదివరకే వింటివి. మరొక పర్యాయము సంక్షిప్తముగ వినిపింతును. "మనము ఆత్మ స్వరూపమున నుంటిమి. ముందుకూడ నుందుము. అది అవినాశము, నిత్యము, నిర్వికారము, జనన మరణములు లేనిది. వృద్ధి క్షయములు లేనిది. శస్త్రములచే ఛేదింపబడదు. అగ్నిదహింప జేయలేదు. వాయువు శుష్కింపజేయలేదు. నీరు తడుపలేదు. అదిస్థిరము అచలము, సనాతనము, అచింత్యము, ఆత్మను ఆశ్చర్యముగా చూతుము. విస్మయముతో విందుము. చూచినను, వర్ణించినను, వినినను, తేజోమయ కాంతులతో నిండియున్న నిష్క్రియ బ్రహ్మసాగరములోని ఒక బిందువునే మనము తెలుసుకోలేము. అఖండ బ్రహ్మాండ సాగరమును గూర్చి తెలుసుకొను అవకాశమే లేదు.

ఆ సాగర జల బిందువు తరంగముల సహాయముచే క్రియాత్మకమైనట్టి ఈశ్వర సాగరములో ప్రవేశించును. ఈశ్వర ప్రకృతి ప్రభావముచే ఆ జల

బిందువులో 'నేను' అను వ్యక్తిత్వము, లేక సాత్వికమైనట్టి అహంకారము పొడసూపును. ఆ పుడాయాత్మ 'నేను ఆత్మను, నిష్క్రియ బ్రహ్మములోని బిందువును' అని భావింప గలుగును. సర్వము ఆత్మమయమను జ్ఞానము, సస్వరూప జ్ఞానమును ఆత్మ కలిగియుండును. ప్రకృతి యందున్నను, శరీర ధారణచేసి సుఖదుఃఖము లనుభవించు చుండినను అసంగుడై స్వతంత్రుడై యుండును. సర్వాత్మ దృష్టి కలిగి యున్నట్టియు, మోక్షాసక్తి కలిగియున్నట్టియు, నిర్మలమైనట్టి అహంకారము కలిగియున్నట్టియు ఆత్మనే 'క్షేత్రజ్ఞుడు' అను నామముచే శ్రీకృష్ణుడు వ్యవహరించెను. ఈ స్థితిలోనే జ్ఞాననేత్రములచే ఈశ్వర స్వరూపమును, సృష్టి స్థితిలయముల దృశ్యము లను చూడగలుగుదుము. శ్రీకృష్ణుని శక్తి ప్రభావముచే జీవుని స్థితియందున్న అర్జునునికి సర్వాత్మ దృష్టి మరియు మోక్షాసక్తి కలుగుటచే క్షణకాలము క్షేత్రజ్ఞుని స్థితికి వెళ్ళి విశ్వస్వరూప దృశ్యమును చూచెను. అదృశ్యమును చూచునట్టి యోగ్యత లేనందువలన, అతడు భయమొందెను. తిరిగి అతడు జీవుని స్థితికి నెట్టివేయబడెను. అపుడు విశ్వరూపము అదృశ్యమాయెను.

ఆత్మ ఈశ్వర సాగరములో ప్రవేశించి 'క్షేత్రజ్ఞుడు'గ మారెను. ఈ క్షేత్రజ్ఞుడే, ఖండ ఖండములుగ మారి, మాయలేక అజ్ఞానముచే నావరింపబడి మూర్ఛితులైన జీవాత్మ సమూహములు గల ప్రదేశమును చేరుకొనును. వెనువెంటనే తన స్వరూప జ్ఞానమును కోల్పోయి మూర్ఛితు డగును. మూర్ఛితుడైన క్షేత్రజ్ఞుడు'జీవాత్మ'యను నామముచే వ్యవహరింప బడును. ఈ జీవాత్మకు 'నేను ఆత్మను' అను జ్ఞానముండదు. సర్వము ఆత్మమయమనునట్టి అభేదదృష్టినశించి భిన్నదృష్టిఏర్పడును, మత్తు మందుచే మూర్ఛితుడైన మనుష్యుడెట్టి స్థితియందుండునో, అట్టి ఏమియు తెలియని స్థితిలో జీవుడు ప్రకృతియొక్క పంచఇంద్రియములైన చెవులు, కన్నులు, నాలుక, చర్మము, మనస్సును నాకర్షించి వాటి యాధారముగా విషయ భోగముల ననుభవించుటకు గడంగును. విషయ భోగానుభవమునకై పంచ

భూతములైన పృథ్వి, జలము, అగ్ని, వాయువు, ఆకాశములతో నిర్మింపబడు స్థూల శరీరముచే ఆవరింపబడును. స్థూల శరీరములచే ఆవరింపబడిన జీవాత్మలను మనుష్య పశుపక్షాది వృక్ష రూపములుగను మనము చూచు చున్నాము.

జీవుడు కొంతకాలమా శరీరము ద్వారా విషయ భోగముల ననుభవించును. అది నిరుపయోగమైనంతనే మరొక నూతన శరీరములోకి నెట్టబడును. జీవుడు శరీరమును పొందునపుడు జన్మించునటుల, విడుచు నపుడు మరణించు నటుల మన స్థూల దృష్టికి గోచరించును. వాస్తవములో జీవునికి జననమరణము లనునవి లేవు. మూర్ఛితుడైన జీవుడు, వాయువు, పుష్పాదులనుండి పరిమళమును గొనిపోవునట్లు, మనస్సు పంచేద్రియములను వెంట తీసుకొని మరొక శరీరములో ప్రవేశించును.

ఈ మూర్ఛితుడైన జీవుడు శరీరములో నున్నపుడుగాని, శరీరమును విడుచునపుడు గాని, ఈశ్వరుని, అతని సృష్టి స్థితిలయముల దృశ్యములను గాంచలేడు. తన స్వరూప జ్ఞానమే లేనపుడు, ఈశ్వర జ్ఞానము అతనిలో నుండుటకు వీలులేదు గదా !

కొన్ని ప్రత్యేక సమయములలో ఈశ్వర సాగరుడే లోక కల్యాణము నిమిత్తమై భూలోకమున నవతరించును. అందువలననే వీరిని అవతార పురుషులని పిలుతుము. మరికొన్ని పర్యాయములు క్షేత్రజ్ఞులైన ఆత్మలు ఈశ్వర శక్తికి లోబడి ఎట్టి వికారమును బొందకయే మన లోకమున జన్మింతురు. వీరినే మహాత్ములనియు, సిద్ధులనియు, ముక్తులనియు అందురు. తన అవతారమును గూర్చి శ్రీకృష్ణుడు ఏమి చెప్పెనో గమనింపుము.

(1) "యధా యధాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత,
**అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్.**

(2) పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే.

అర్థము:— ధర్మము నశించి, అధర్మము పెంపొందు నపుడు, సాధు పురుషుల రక్షించి, దుష్టులను నాశనము చేయుటకై నాశక్తిచే శరీరమును సృష్టించుకొని ప్రతి యుగమున నవరింతును."

గతలేఖలలో నిష్క్రియ బ్రహ్మమునుగూర్చి, ఆత్మనుగూర్చి, ఈశ్వరుని, అతని ప్రకృతిని గురించి, క్షేత్రజ్ఞుని గురించి జీవాత్మ మరియు అజ్ఞానములేక మాయను గురించి తెలుసుకొంటిమి. సచ్చిదానంద సాగరములో ప్రవేశించి, అచటి వివరములు తెలుసుకొని తిరిగి తీరమును చేరుకొంటిమి. ఈజ్ఞానముచే అర్జునుడు బంధుమిత్రులను వ్యామోహమును విడనాడెను. నీకు ఈ రహస్య మైనట్టి జ్ఞానము బోధపడినదా! నీకు తెలియకున్నను వి చా రిం ప కు ము. శ్రీకృష్ణుడు సులభ మార్గములనుకూడ చూపించెను. ఆ మార్గములను తెలుసుకొని శ్రద్ధతో ఆచరించినచో ఈ బ్రహ్మ జ్ఞానమును పొందవచ్చును.

మరొక లేఖలో మనము సచ్చిదానందసాగర తీరమును పరిశీలింతము.



# ఎ ని మి ద వ లే ఖ

ప్రేయసీ!

నేడు మనము సచ్చిదానంద సాగర తీరమందున్నాము. ఆ సాగరము వైపొకసారి చూచి వెనుకకు మరలి భూలోక దృశ్యముల గాంచుచు శ్రీకృష్ణార్జునులు గల కురుక్షేత్ర రణరంగమున ప్రవేశింతము. కాంతి తేజస్సులచే నిండియున్నట్టి అఖండ సచ్చిదానంద సాగరమును చూచితిమి, అది అనంతమై, నిష్క్రియామయమై, అఖండ కార్యశక్తి గలదిగా మనకు గోచరించెను. అందులో నొక భాగమున ఈశ్వరుడు అనాసక్తుడై తీవ్ర కార్య నిమగ్నుడై సృష్టి స్థితిలయముల చేయుచుండుట గాంచితిమి. అతనిలో జరుగుచున్న భయంకర దృశ్యములు కూడా చూచితిమి. ఈశ్వరుడను సాగర ఖండమే ఖండములుగ మారి, కోటాను కోట్ల జీవరాసులై, సన్స్వరూప జ్ఞానమును కోల్పోయి, మూర్ఛితులై, ఏమియు తెలియనట్టియు, తెలుసుకోజాలనట్టి స్థితిలో నుండుట గాంచితిమి. ఇట్టి మూడు విధములైన దృశ్యములను భూలోక మందునూ కూడ గాంతుము.

ఇక సచ్చిదానంద సాగర తీరమును గమనింపుము. ఇచట అతి ప్రశాంతమైనట్టియు, నిర్మలమైనట్టియు, హృదయమున కానందము గలిగించునట్టి వాతావరణము నెలకొని యుండుట గాంతువు. ఇట్టి ప్రశాంతమైనట్టి ప్రదేశములో ఉపనిషద్ జ్ఞానము బహిర్గత పరచిన మహర్షులను, దివ్యప్రేమ పారవశ్యముచే తన్మయులైన గోపికలను, ఏసుక్రీస్తు, శ్రీరామకృష్ణ పరమహంసలు గోచరింతురు. వీరి ద్వారా సచ్చిదానంద సాగర ఘోష, కోమలమైనట్టియు, మధురమైనట్టియు, వాణిగ వినిపించును. ఈ మధురవాణి శ్రీమద్ రామాయణముగను, భాగవతముగను, బైబిల్ గను, శ్రీరామకృష్ణ బోధామృతముగను రూపొందెను. ప్రేమ తన్మయత్వములచే

ఏమియు చేయక, చేయజాలని స్థితిలోనున్న రాధాదేవియు, చైతన్యమహా ప్రభువులును ఇచట గోచరింతురు. ఇంద్రియముల నాత్మపై కేంద్రీకరించి అందులో లయమొనర్చి, ఆత్మస్వరూపులై, ఆత్మానందము ననుభవించుచు శరీర విస్మృతిలేని యోగులును. సర్వాత్మ దృష్టిచే అభేద దృష్టిని పొంది, దృశ్య ప్రపంచము నతిక్రమించి, బ్రహ్మసాగరమును గాంచుచు, బ్రహ్మ భావ స్వరూపులైనట్టి బ్రహ్మజ్ఞానులును ఇచట గోచరింతురు.

కొంత దూరము ముందుకు ప్రయాణము సాగింతము. ఇచట నిష్క్రియ బ్రహ్మమును గురించిన తత్వములు, ఈశ్వరుని అనంతగుణ కల్యాణ భావముల వర్ణనలు వినిపించు చుండును. వేదాంత జ్ఞానమును బోధించు గురువుల యొక్కయు, శిష్యుల యొక్కయు సమూహములను గాంతుము. భగవన్నామ సంకీర్తన చేయుచు, అతని గుణముల వర్ణించుచు తన్మయులై మధుర గీతముల నాలాపించుచున్న మీరాబాయి. జయదేవుని, ఇతర భక్తబృందములను గాంతుము. వీరందరు శాంతి సమత్వములు, ఆత్మసంయమము, అహింస, ఇంద్రియ నిగ్రహ శక్తి, జ్ఞానము, భక్తి మున్నగు సాత్విక గుణములు కలిగి యుందురు. విషయముల భోగింపవలయునని కోరిక గాని, దాంపత్య జీవితము పట్ల మమకారము గాని లేశమేనియు వీరిలో గోచరించదు.

కొందరు వేదాంత గ్రంథములు పఠించుచుండుట నీకు గోచరించును. కొందరు వేదాంత వాక్యవిచారణలో నిమగ్నులై యుందురు. కొందరు యోగాభ్యాసములు చేయుచుండుట గాంతువు. శారీరక మానసిక, వాచిక తపస్సులలో నిమగ్నులై యుండువారిని, ధ్యానయోగ తత్పరులను ఇచట చూతువు. వీరందరును మోక్షమే జీవితాశయమని, అదియె కోర తగినదియు, పొందతగినదియునని భావింపు చుందురు.

ఎటుచూచినను చిన్న చిన్న ఆశ్రమములు గోచరించును. అందులో గీతాగ్రంథమో, ఉపనిషద్ గ్రంథమో నీకు కానవచ్చును. ఇతర వస్తువు

లేమియు నీకు కానరావు. ఈ ఆశ్రమములను కూడ వారు అంటిపెట్టుకొని యుండరు. ఒకపుడు ఇచట మరొకపుడు మరొకచోట గోచరింతురు. శరీర స్పృహ వారిలో నామ మాత్రముగా యుండును. ఒకచోట గీతామందిర మును దర్శింతువు. అందులో ప్రవేశించి చూడుము. గోడలన్నియు గీతా శ్లోకములచే నిండియుండుట గాంతువు. ఇందులో మహాత్ములచే వ్రాయ బడిన గీతాభాష్యముల సంపుటములు వందల సంఖ్యలో గోచరించును. గీతార్థముల వినిపించువారు సందేహముల వెలిబుచ్చువారు, సందేహ నివారణ చేయువారు, గీతాపారాయణము చేయువారు ఎటుచూచినను కనుపింతురు. సర్వము గీతామయమై గోచరించును.

ఇట్టి వాతావరణము చేకూడిన ప్రాంతమునే నిష్క్రియా బ్రహ్మ సాగరముతో (సచ్చిదానంద సాగరముతో) పోల్చవచ్చును. ఇచట జరుగు చున్న కర్మ 'అకర్మ' యనియే భావింపవలయును. ఈ కర్మలు చేయు వారు నిరహంకారులగుటచే ఏమియు చేయని వారుగనే భావింపబడుదురు. వీరిని సాత్విక గుణము కలవారని గ్రహింపుము.

మరొక లేఖ ద్వారా మనము రజోగుణ తమోగుణ ప్రాంత విశేషముల తెలుసుకొందము.



# తొమ్మిదవ లేఖ

ప్రేయసీ!

నేడు మనము క్రియాత్మకమైనట్టి ప్రదేశములో ప్రవేశించుచున్నాము. దీనినే రాజసిక ప్రాంతమని వ్యవహరింతము. ఇచట సృష్టి స్థితిలయము లను మూడు కార్యములు జరుగుచుండును. ఈ ప్రాంతములో ఈశ్వరుడు అనాసక్తుడై కుటుంబ బాధ్యతలను, సమాజ బాధ్యతలను నిర్వహించు చుండును. ఈశ్వర సందేశము క్రియారూపము దాల్చి, పరశురాముడు, శ్రీరాముడు, బలరామ శ్రీకృష్ణులు, బుద్ధుడు, ఏసుక్రీస్తుల ద్వార బహిర్గత మగును. వీరినుండి బహిర్గతమగు శక్తి ప్రకృతి స్వరూపులైన సీత, రేవతి, అర్జునుల ద్వారా, గొడ్డలి, నాగలి, బాణము, చక్రము, మరియు నిష్కామ కర్మలలోను కేంద్రీకరింపబడి మానవులలో గొప్ప పరివర్తన కలుగజేయును.

ఈ అవతారములవల్ల పితృవాక్య పరిపాలన, ఏకపత్నీవ్రతము, స్త్రీ పాతివ్రత్యము, భ్రాతృప్రేమ, శరణాగతుల రక్షణ, దుర్మార్గుల నాశన మొనర్చుట, ధర్మము నెలకొల్పుట, జీవకారుణ్యము, వ్యవసాయకుల రక్షణ, పిడలపట్ల ప్రేమ మొదలగు అనేక విషయములలో మనకు సందే శములు లభించును. సమయము లభించునపుడు రామాయణ మహా భారత, భాగవత గ్రంథములును, బైబిల్‌లోని క్రీస్తు చరిత్ర, బుద్ధుని జీవిత గ్రంథములు పఠించుము. వారి జీవితాచరణమును పరిశీలించినచో వారొసగిన సందేశమును గ్రహించగలుగుదువు.

ఇచటను నీవు బ్రహ్మజ్ఞానులను దర్శింతువు. కాని వారు రాజమంది రములలో రాజకార్య నిమగ్నులై యుందురు. వారు భార్యబిడ్డల మధ్య,

బంధుమిత్రుల మధ్య నుండుట నీకు గోచరించును. సాత్విక ప్రాంతము నందుండు మహర్షులు తరచు వీరివద్దికి వచ్చి, బ్రహ్మజ్ఞానమును గూర్చి చర్చించుచుందురు. అట్టి అవకాశములలో తప్ప ఇతర వేళలందు వారు నిత్య కృత్యములు చేయుచు, సమాజ కార్యక్రమములలో నిమగ్నులైయుందురు. ఉపనిషద్గ్రంథములలో ఇట్టి రాజర్షుల వివరములు కొన్ని మనకు లభించును. యముడను యమలోకపు రాజు, ప్రవాహణుడను పాంచాల దేశపురాజు, అశ్వపతియను కేకయదేశపు రాజు, అజాత శత్రువు అను కాశీదేశపు రాజు, జనకుడను మిథిలదేశపు రాజు, మరియు యాజ్ఞవల్క్య మహర్షి సతీమణియగు మైత్రేయి ఇట్టివారే, వీరందరును బ్రహ్మజ్ఞానులే.

ఇచట కూడ నీకు భక్తులు గోచరింతురు, భరత లక్ష్మణులు, విభీషణ హనుమంతులు, గుహుడు, అజామిళుడు, అంబరీషుడు, ప్రహ్లాదుడు, బలి, భీష్ముడు, విదురుడు, రుక్మిణి, ద్రౌపది. వీరందరును తమ భక్తిని క్రియారూపములో ప్రదర్శించుచుందురు. వీరందరును భగవత్ పాదారవిందముల యందు మనస్సు నిల్పి తమకు లభించు కార్యములను నిర్వహించుచుండుట గోచరించును.

హరిశ్చంద్రుడు, ధర్మజుడు, భీముడు, నకుల సహదేవులు, ద్రోణ కృపాచార్యులు మొదలగు యోగులును నీకు గోచరింతురు. వీరు సమ బుద్ధితో తమ కర్తవ్యముల నెరవేర్చుచుందురు. ఇచట బ్రహ్మజ్ఞానము, భక్తి, యోగము మొదలగునవన్నియు క్రియా స్వరూపములో గోచరించును.

విశ్వామిత్రుడు, వసిష్టుడు, ఋష్యశృంగుడు, జాబాలి, అనసూయ, అగస్త్యమహర్షివంటి గురువులు గోచరింతురు. వీరు సంతాన ప్రాప్తి కలుగుటకై చేయవలసిన యజ్ఞములు చేయుచు, విలువిద్య నేర్పుచు, పాతివ్రత్య మహాత్మ్యము గూర్చి చెప్పుచు, రాజ్యపాలన చేయుమని బోధించుచుండు దృశ్యములు నీకు గోచరించును. వీరివద్ద శిక్షణ పొందుచున్న

వారిని కూడ మనము చూతుము. వీరందరును నిరహంకారులై మోక్షమే పొందతగినదని భావించుచుందురు.

ఇంకను కొంత దూరము ముందుకు నడచి చూతము. అచట సజ్జనులైన మునులను పీడించు కార్తవీర్యార్జునుడు, పరస్త్రీల నపహరించు రావణుడు, తండ్రిని చెరసాల యందుంచిన కంసుడు, యుద్ధోన్మాదియైన జరాసంధుడు, దుర్యోధనాదులవంటి దుర్మార్గులు మనకు గోచరింతురు. వీరు కామక్రోధ లోభములకు వశులై ప్రజల శాంతియుత జీవితమును భగ్నపరతురు. యుద్ధధ్వనులు, సైన్యముల రాకపోకలు, యుద్ధ సన్నాహములచే ఈ ప్రాంత మల్లకల్లోలముగ యుండును. ఈ కార్యక్రమములవల్ల పశుసంపద, అన్నోత్పత్తి మున్నగు జీవనాధారమైన కార్యములకు విఘాతము లేర్పడు చుండుట మనము గమనింతుము. ఇట్టి వాతావరణములో గండ్రగొడ్డలిచే బూనిన పరశురాముడు, బాణమును ధరించిన శ్రీరాముడు, చక్రము చేబూనిన శ్రీకృష్ణుడు, మరియు నాగలి చేబూనిన బలరాముడు గోచరింతురు. దుర్మార్గులను హతమొనర్చు కార్యములో పరశురాముడు శ్రీరాముడును, వ్యవసాయకుల రక్షణకై బలరాముడును, ధర్మరాజ్య స్థాపనకై శ్రీకృష్ణుడును పూనుకొందురు.

ఇచట బ్రహ్మజ్ఞానులు యోగులు, భక్తులు, గురుశిష్యులు, మొదలగు వారందరు ఆయుధముల ధరించి యుద్ధరంగమందే గోచరింతురు. సోదరుడైన రావణునితో పోరాడుచున్న విభీషణుడును, గయుని కొరకు శ్రీకృష్ణునితో పోరాడుచున్న అర్జునుడును మనకు గోచరింతురు. ధర్మరక్షణ నిమిత్తమై తన భక్తుడైన భీష్ముని భగవంతుడు చంపించును. శాంతిమూర్తియైన ధర్మజుడు రౌద్రాకారముతో కనుపించును. భీముడు భయంకరుడుగ గోచరించును. అగ్ని పర్వతమువలె ద్రౌపది హృదయాగ్నిని బహిర్గత మొనర్చుచుండును. భార్యను చంపుటకు సిద్ధపడిన హరిశ్చంద్రుడును

చచ్చుటకు సిద్ధపడిన చంద్రమతియును, ఇచటనే గో చ రిం తు రు. ఈ ప్రాంతమంతయు రాగద్వేషములచే కామక్రోధములచే, అశాంతి తృష్ణలచే, దుఃఖము, అసూయ మున్నగు రాజసిక గుణములచే కూడుకొని యుండును. ఇచట జ్ఞానులు, భక్తులు, యోగులు క్రోధపూరితులై గోచ రింతురు. కాని వారి అంతరంగము ప్రశాంతమై యుండును.

ఇచట విభీషణుని హితవాక్కులు గాని, విదురుని నీతి బోధనలు గాని వినువారు గోచరింపరు, వారి ప్రయత్నములు వ్యర్థములై నిరుప యోగమై పోవును.

ఇట్టి వాతావరణముచే కూడుకొనిన ప్రాంతమును రాజసిక ప్రాంత మందురు. కురుక్షేత్ర యుద్ధరంగము ఈ ప్రాంతములోనే నీకు గోచరిం చును. ఈ ప్రాంతమును ఈశ్వర సాగరముతో పోల్చవచ్చును.

సాత్త్విక రాజస ప్రాంతములతో పాటు మరొక ప్రాంతము కూడ కలదు. అదియే తామస ప్రాంతము. ఈ ప్రాంతములో గోచరించువారు స్వరూప జ్ఞానమును కోల్పోయి, మూ ర్ఛా వ స్థ లో నే యుందురు, భగవంతుడున్నాడను విశ్వాసము వీరికుండదు. భోగము లనుభవించుటే తమ కర్తవ్యమని భావించువారు, అంతులేని ఆలోచనలు చేయువారు, భయంకర కార్యములను చేయువారు, తీరని కామగ్నిచే దహించుక పోవు వారు నీకు గోచరింతురు. ఇట్టి మూర్ఛావస్థలో బహిర్గతమగు జ్ఞానము లోకవినాశమునకు దారి తీయును.

**మొదటి - భాగము సమాప్తము**

# తప్పొప్పుల పట్టిక.

| పేజీ | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 2 | 1 | వెన్నల | వెన్నెల |
| 2 | 5 | వద్దకి | వద్దకు |
| 5 | 5 | సూర్యాడు | సూర్యుడు |
| 5 | 6 | ప్రకాశాము ను | ప్రకాశమును |
| 5 | 6 | సహస్ర | సహస్ర |
| 5 | 14 | ఒప | ఒక |
| 5 | 23 | ఆలశ్వ | అలస్య |
| 6 | 7 | వెన్నెలపై | వెన్నపై |
| 6 | 18 | ఎవరు | ఎవరి |
| 7 | 7 | శ్రీకష్ణుని | శ్రీకృష్ణుని |
| 9 | 9 | వద్దకి | వద్దకు |
| 9 | 21 | యుద్ధము | యుద్ధ |
| 12 | 17 | లేఖ | లేఖల |
| 14 | 18 | భీషజా | భీషణా |
| 17 | 21 | నూత్న | నూతన |
| 19 | 13 | రహితుడైన | రహితుడై |
| 20 | 16 | భూగోళము | భూగోళ పటము |
| 21 | 10 | వయస్సు | మనస్సు |
| 21 | 18 | నిష్క్రియ బ్రహ్మము | నిష్క్రియబ్రహ్మములో |
| 21 | 25 | దివ్యచక్షువుల | దివ్యచక్షువులచే |
| 22 | 1 | స్వరూపము | స్వరూప |
| 22 | 15 | వాడనని | వాడవని |
| 22 | 23 | వసులు | వసువులు |
| 24 | 4 | ఇట్టి | ఈ |
| 26 | 22 | పతాపము | ప్రతాపము |
| 29 | 8 | నిప్రియ | నిష్క్రియ |
| 29 | 10 | పేరితో | పేరుతో |
| 32 | 11 | బోదపడినదా! | బోధపడినదా! |

# పరిశీలించిన ముఖ్య గ్రంథములు


1. దశోప నిషత్తులు
2. తిలక్ గారి గీతారహస్యము
3. ఆంధ్ర మహాభారతము
   (శాంతి అను శాసనికపర్వములు)
4. పిల్లల బొమ్మల భాగవతము
5. Sri Krishna, His leelas and Teachings by
   —Swami Sivananda
6. The Prince of Ayodya
   (Sri Rama Krishnamatt, Publication.)
7. Indian Phylosophy, (2 Volumes)
   —Dr. Sri Radha Krishnan.

తెలుగుదేశం ప్రెస్,
హిమాయత్ నగర్, హైద్రాబాద్-ద.